

రక్తదానం ప్రాణదానంతో సమానం

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

రక్తదానం ప్రాణదానంతో సమానమని అమానత్ సేవా సొసైటీ వ్యవస్థాపకులు షేక్ అతావుల్లా అన్నారు. బుధవారం తన మిత్రుడు సిద్ధిక్ చేత రక్తదానం చేయించారు. అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలం మడితాడు గ్రామానికి చెందిన గర్భిణీకి A+ రక్తం అవసరమని డాక్టర్లు తెలపడంతో వారి బంధువులు అమానత్ సేవా సొసైటీ వ్యవస్థాపకులు షేక్ అతావుల్లాను సంప్రదించగా వెంటనే స్పందించి రక్తదానం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణాలను కాపాడడానికి రక్తదానం ఎంతో అవసరమని కాబట్టి ఆరోగ్యవంతమైన వ్యక్తులు క్రమం తప్పకుండా రక్తదానం చేయాలని కోరారు. రక్తదానం అనేది మరొక వ్యక్తికి ఇవ్వగల అత్యంత విలువైన బహుమతి అన్నారు. ఎవరికైనా శాస్త్ర చికిత్సలు, కేన్సర్ చికిత్సలు, దీర్ఘకాలిక అనారోగ్యాలు, బాధాకరమైన గాయాలు మొదలైన వాటికి రక్తం ఎంతో అవసరమని తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హిబా బ్లడ్ డోనర్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు మైయాన మహమ్మద్ అలీ, దీప బ్లడ్ బ్యాంక్ సిబ్బంది మల్లికార్జున, గర్భిణీ బంధువులు పాల్గొన్నారు.

'పది' ఫలితాల్లో బాలికలదే పైచేయి

- 77.61 శాతం ఉత్తీర్ణత
- 20వ స్థానంలో అన్నమయ్య జిల్లా
- ప్రభుత్వ పాఠశాలల్లో మెరిసిన ఆణిముత్యాలు


పి.వెన్నెల 598/600


ప్రియ జ్యోషిని597/600


సంహితారెడ్డి 597/600


సాయి వర్షిత్ 597/600


పోషిత్ 596/600


మేఘ 595/600

ప్రజాశక్తి-రాయచోటి

పదవ తరగతి ఫలితాల్లో బాలికలు పైచేయి సాధించారు. 2024-2025 సంవత్సరంలో పదో తరగతి ఫలితాలలో బాలురు 73.26 శాతం, బాలికలు 81.96 శాతం ఉత్తీర్ణత 77.61 శాతంతో సాధించారు. రాష్ట్రం లో జిల్లా 20వ స్థానంలో నిలిచింది. బుధవారం వెలవడిన పదో తరగతి ఫలితాలలో గత ఏడాది కంటే ఈ ఏడాదిలో జిల్లా ఫలితాలు 5 శాతం తగ్గింది. 2015వ సంవత్సరంలో బాలుడు 91.15 శాతం బాలికలు 91.71 శాతం మొత్తం 91.42, 2016వ సంవత్సరంలో బాలురు 94.30 బాలికల 94.77 మొత్తం 94.52 శాతం, 2017 సంవత్సరంలో బాలురు 91.87 శాతం బాలికలు 91.97 శాతం మొత్తం 91.92 శాతం, 2018 సంవత్సరంలో బాలురు బాలురు 91.41 బాలికలు 94.56 మొత్తం 94.48 శాతం, 2019వ సంవత్సరంలో బాలురు 94. 68, బాలికలు 95.09, మొత్తం 94.8 శాతం, 2020-21 సంవత్సరంలో కోవిడ్ 19, 2022వ సంవత్సరంలో బాలురు 64.02, బాలికలు 70.70 మొత్తం 67.26 శాతం, 2023వ సంవత్సరంలో బాలురు 69.27, బాలికలు 75.38, మొత్తం 72.26 శాతం, 2024వ సంవత్సరంలో బాలురు 84.32, బాలికలు 89.17, మొత్తం 86.69 శాతం, 2025 వ సంవత్సరంలో బాలురు 78.31, బాలికలు 84.9, మొత్తం 81.14 శాతం సాధించారు. జిల్లా వ్యాప్తంగా 30 మండలలో 21,755 మంది విద్యార్థులు పరీక్షులు రాయగా ఇందులో 16,884 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. జిల్లా వ్యాప్తంగా 505 ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలలతోపాటు ఎయిడెడ్ 5, ఎపిఎంఎస్ 17, ఎపిఆర్ఎస్ 8, ఎఎస్‌హెచ్ఆర్ఎఎం 1, బిసి వెల్ఫేర్ 4, కెజిబివి 22, ఎంపిఎల్ 7, ప్రయివేట్ 198, సోషల్ వెల్ఫేర్ 11, ట్రైబల్ వెల్ఫేర్ 8, జడ్పీ 214 పాఠశాల నుండి 22,296 మంది విద్యార్థులు గాను 21,775 మంది పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు పరీక్ష రాశారు. జిల్లా అత్యధిక మార్కులు పీలేరు మండలం వివిఎస్ఎన్ హైస్కూల్‌కు చెందిన పల్లం వెన్నెల 598, రాజంపేట భాష్యం హైస్కూల్ మేడాపురెడ్డి ప్రియ జోషిని 598, రాయచోటి శ్రీ చైతన్య హైస్కూల్ (కొత్తపేట) కాటసాయి వర్షిత్ 597, పీలేరు కాకతీయ హైస్కూల్ ఎ.తేజస్విని 597, షేక్ అనోక్షి 597, మదనపల్లి శ్రీ చైతన్య హైస్కూల్ రామిరెడ్డిగారి సంసితరెడ్డి 597, రాయచోటి శ్రీచైతన్య హైస్కూల్ (కొత్తపేట) కె.వెంకట పోషిత్ 596, మదనపల్లె చైతన్య హైస్కూల్ కె.బృందా 596, మదనపల్లి విజయభారతి హైస్కూల్ అన్నాసాగరం మనోజ్ఞ 596, పగ డాల రెడ్డి సుదీప్ 596, రాజంపేట రాజు హైస్కూల్ ఇండ్లూరి రెడ్డి రాహిత్య 596, వీరబల్లి మండలం రెడ్డివారిపల్లి జడ్పీ హైస్కూల్‌కు చెందిన రాసింటి మేఘ 595, రాయచోటి రాజు హైస్కూలుకు చెందిన ఎం.గీతాంజలి 590 మార్కులు సాధించారు.

పది ఫెయిల్... విద్యార్థి ఆత్మహత్య


మృతి చెందిన విష్ణు (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి-వాల్మీకిపురం : పదవ తరగతి పరీక్ష ఫలితాలు బుధ వారం ఉదయం విడుదలైన సంఘటన తెలిసిందే. పదవ తరగతి పరీక్షల్లో ఫెయిన్ కావడంతో ఓ విద్యార్థి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గుర్రంకొండ మండలం, మర్రిపాడులో బుధవారం చోటు చేసుకొంది. వివరాలు.. గుర్రం కొండ మండలం మర్రిపాడు కాలనీకి చెందిన చల్లా మోహన కుమారుడు చల్లా విష్ణు వర్ధన్ (19) మూడేళ్లగా పదవ తరగతి పరీక్షలు రాస్తున్నాడు. అయితే మూడవ సారి కూడా ఫెయిల్ కావడంతో మనస్థాపం చెందిన విష్ణువర్ధన్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన వాల్మీకిపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే విష్ణువర్ధన్ మృతి చెందినట్లు వైద్యులు నిర్థారించారు.

ఉగ్రదాడిని నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ

ప్రజాశక్తి-వాల్మీకిపురం

జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాం ప్రాంతం బైసరన్ లోయలో ఉగ్రవాదులు దాడికి పాల్పడిన సంఘటనలో 28 మంది టూరిస్టులు మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే. ఈ సంఘటనపై బుధవారం వాల్మీకిపురం పట్టణంలో వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మృతి చెందిన టూరిస్టులకు ఆత్మశాంతి చేకూరాలని హిందూ, ముస్లిం, క్రైస్తవులు కలిసి పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి భారతదేశంలోని ప్రజలందరినీ కలిచివేసిందన్నారు. ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృత్తం కాకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, దేశవ్యాప్తంగా ఉన్న ఉగ్రవాదులను ఎన్‌కౌంటర్ చేయాలని కోరారు. కార్యక్రమంలో కులమతాలకు అతీతంగా పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

పీలేరు: జమ్మూ కాశ్మీర్లో యాత్రికులపై ఉగ్రవాదులు జరిపిన దాడిలో మృతి చెందిన వారి ఆత్మశాంతికి వైసిపి ఆధ్వర్యంలో నాలుగు రోడ్ల కూడలిలోని గాంధీ విగ్రహం వద్ద శాంతియుతంగా వారు క్యాండిల్ ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పహాల్గాంలో తీవ్రవాదుల దాడి చేసి 28 మంది యాత్రికులను హత మార్చడాన్ని తీవ్రంగా ఖండిస్తూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో పీలేరు సర్పంచ్ డాక్టర్ హబీబ్ బాష, షాకీర్ బాష, ఆనంద్, కాలనీ చిన్న, తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రవాదాన్ని అంతం చేయాలి : సిపిఎం

మదనపల్లె అర్బన్ : పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిని సిపిఎం జిల్లా కన్వీనర్ పి.శ్రీని వాసులు ఖండించారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. క్షతగా త్రులు శీఘ్రంగా కోలుకుకోవాలని ఆయన ఆకాంక్షించారు. మంగళవారం పహ ల్గాంలో అత్యంత హేయమైన, హింసాత్మాకమైన దాడికి పాల్పడిన ముష్కరులను కఠినంగా శిక్షించేలా కేంద్ర ప్రభుత్వం ప్రజలకు భరోసా కల్పించాలని కోరారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. జమ్మూకాశ్మీర్‌లో ఇటీవల ఉగ్రదాడులు క్రమంగా పెరుగుతున్నాయి. జమ్మూకాశ్మీర్‌లో పరిస్థితి ప్రశాంతంగా ఉందని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చెబుతున్నా అక్కడ పరిస్థితులు మాత్రం అందుకు విరుద్ధంగా ఉన్నాయని, తాజా దాడి మరింత ఆందోళన కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యాటకులపై ఉగ్రవాదులు దాడికి తెగబడటం ఆందోళన కలిగిస్తోందన్నారు.


వాల్మీకిపురం : కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

ఉన్మాదులను శిక్షించాలి : టిడిపి

పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి అత్యంత హేయమైన చర్య అని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు టిడిపి నాయకులు హజ్ కమిటీ మెంబర్ పఠాన్ ఖాదర్ ఖాన్ ప్రకటించారు. మతోన్మాదం, ఉగ్రవాదం దేశానికి ప్రమాదకరమని, అలాంటి ఉన్మాదులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

దాడి అత్యంత హేయమైన చర్య : వైసిపి

రాయచోటి టౌన్ : పహల్గాంలో చోటుచేసుకున్న ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్య అని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్యగా పేర్కొంటూ, ఈ దుశ్చర్య సంఘటనపై దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుని అండగా నిలవాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

ఉగ్రదాడి పిరికిపంద చర్య : కాంగ్రెస్

రాయచోటి : పర్యాటకులను కాల్చి చంపడం పిరికిపంద చర్య అని డిసిసి అధ్యక్షులు గాజుల భాస్కర్ అన్నారు. ఉగ్రమూక విషయంలో కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశమంతా ఒక్కటై ఉక్కు పిడికిలితో ఉగ్రవాదాన్ని కూకటివేళ్ళతో పెకిలించాలన్నారు. టెర్రరిస్టుల మారణ కాండ ఎక్కడా పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

రాజకీయ పార్టీల అభిప్రాయాలు, సూచనలు కీలకం : కలెక్టర్


రాజకీయ పార్టీల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్

ప్రజాశక్తి రాయచోటి

ఎన్నికల ప్రక్రియను బలోపేతం చేయడానికి రాజకీయ పార్టీల అభిప్రాయాలు, సూచనలు కీలకమని కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్‌లోని తన చాంబర్లో అన్నమయ్య జిల్లాలో ఓటర్ల సవరణ-2025, పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులు, వివిధ రకాల ఫారములు, తదితర అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ శ్రీధర్ చామకూరి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా డిఆర్ఒ మధుసూదనరావు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో గత సమావేశంలో చర్చించిన వివిధ విషయాలు, సంబంధిత చర్యలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు క్లుప్తంగా వివరించారు. గత సమావేశంలో బిజెపి నాయకులు స్థాయి లోకేష్ మాట్లాడిన ఇవిఎంల ధ్వంసంపై మాట్లాడుతూ ఆ కేసు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి దగ్గర విచారణలో ఉందని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులు కొన్ని ప్రదేశాలలో అవసరమని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరగా నూతనంగా జరిగే ఓటర్ల సవరణ-2025 ప్రక్రియలో భాగంగా మార్పులు, చేర్పులు చేయవచ్చని పేర్కొన్నారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ ఓటర్ల సవరణ, బిఎల్ఒలు, వివిధ రకాల ఫారములు, తదితర అంశాలపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలుపమని రాజకీయ పార్టీల ప్రతినిధులను అడగగా అభ్యంతరాలు ఏమీ లేనట్లుగా వారు తెలిపారు. కొత్తగా ఏమైనా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, మార్పులు కావాలి అనుకుంటే దానికి ఎన్నికల సంఘం వారు అవకాశం ఇస్తారని తెలిపారు. ఇవిఎంల గోడౌన్ సందర్శనను రాజకీయ పార్టీల ప్రతినిధులతో జరిగే సమావేశం రోజునే జరిగితే బాగుంటుందని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరగా కలెక్టర్‌కు సమ్మతిస్తూ డిఆర్‌ఒకు తగిన ఆదేశాలు జారీ చేశారు. సమావేశం అనంతరం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు డిఆర్‌ఒతో కలిసి ఇవిఎంలు భద్రపరిచిన గోడౌన్ సందర్శించారు. సమావేశంలో డిఆర్ఒ మధుసూదన్‌రావు, కో-ఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ రెడ్డప్ప రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి


అర్జీదారులతో మాట్లాడుతున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-చిన్నమండెం

సమస్యల రహిత సమాజం కోసం జిల్లాలోని అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని బోరెడ్డి గారిపల్లెలోని తమ నివాసంలో మంత్రి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్య కారణంగా జిల్లాలో ప్రజలు వివిధ సమస్యలపై ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహించి ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించామని పేర్కొన్నారు. రాబోయే రోజులలో జిల్లాను సమస్యలు రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులందరూ సమన్వ యంతో పని చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల అర్జీలను మంత్రి స్వీకరించి వారి సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

రాయచోటి : ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తూ వారి సంక్షేమానికి కృషి చేస్తున్నామని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్‌లో మంత్రి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజాదర్బార్ కార్యక్రమానికి వచ్చిన బాధితులను ఒక్కొక్కరిని పిలిచి వారి సమస్యలు ఓపికగా విని అర్జీ దారిని సమస్యపై సంబంధిత అధికారులకు అప్పటికప్పుడే ఫోన్ చేసి పరిష్కరించడం జరిగింది. దీంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించినప్పుడే వారికి అధికారులపై, ప్రజాప్రతినిధులపై నమ్మకం ఉంటుందని జిల్లా అధికారులు బాధితులు తమ దగ్గరికి వచ్చినప్పుడు వారిని నిరుత్సాహపరచకుండా సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలన్నారు.

వయోజన విద్య నుంచి విఒఎలను మినహాయించాలి

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వయోజన విద్యను ఏర్పాటు చేస్తున్న ప్పటికీ విఒఎలను వయోజన విద్య నుండి మినహాయించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బవరం రామాంజులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో వెలుగు విఒఎల సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఒఎ వయోజన విద్య అమలు చేయలేరని ఇప్పటికే యానిమేటర్లు తీవ్రపనిహారంతో బాధపడుతుంటే ముల్లే నక్కపై తాటిపండు పడనట్లు ప్రభుత్వం అదనపు పనులు చేయించడం సరి కాదన్నారు. రూ.20 లక్షలు ఇస్తామన్నారనీ, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం ఇవ్వకుండా పని చేసే వారికే అదనపు పని అప్పజెప్పి పని భారం పెంచి తక్కువ జీతం సకాలంలో ఇవ్వకుండా కాలం దాటవేస్తున్న ప్రకభుత్వానికి బుద్ధి చెబుతామని హెచ్చరించారు. విఒఎలకు ఆండ్రాయిడ్ ఫోన్‌లు లేవని ప్రభుత్వం సెల్లులు ట్యాబులు రీఛార్జ్‌లు ఇవ్వకుండ పనిచేయామనడం దారుణం అన్నారు. యానిమేటర్ల సంఘం జిల్లా అధ్యక్షులు రానెమ్మ, ప్రధాన కార్యదర్శి రెడ్డెప్ప మాట్లాడుతూ లబ్ధిదారులకు ఎఫ్ఆర్ఎస్ కష్టమని వారు పనులకు మరోచోట వలసలు వెళ్లారని వెంటనే ఎఫ్ఆర్ఎస్, జియో టాగ్, 64 సర్క్యులర్ రద్దు చేయాలన్నారు. పెండింగ్‌లోని నాలుగు నెలల బకాయి వేతనాలు ఇవ్వాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్‌కి వినతిపత్రం ఇచ్చారు. విఒఎల సమస్యల పరిష్కారం కొరకు దశల వారి ఉద్యమాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో విఒఎలు సుబ్రహ్మణ్యం, రెడ్డెప్పరెడ్డి, రమణారెడ్డి కృష్ణమ్మ, ఆనంద్, శివశంకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, సుధాకర్, పాల్గొన్నారు.


జెసికి వినతిపత్రం ఇస్తున్న విఒఎలు


సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్‌పి మహేంద్ర

శక్తి యాప్‌తో మహిళలకు భద్రత : డిఎస్‌పి

ప్రజాశక్తి-మదనపల్లె

మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమంను బుధవారం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల, ఎన్ఎస్ఎస్ యూనిట్, కెరియర్ గైడెన్స్ సెల్, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో శక్తి యాప్ ద్వారా మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిఎస్‌పి మహేంద్ర, సిఐ వెంకటరమణ, శక్తి టీం ఇన్‌ఛార్జి గాయత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మహేంద్ర మాట్లాడుతూ మహిళలు అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ వినియోగించి తక్షణ సహాయం పొందవచ్చని తెలిపారు. ఈ యాప్ ద్వారా సమీప పోలీస్ స్టేషనకు సమాచారం చేరుతుంది మరియు తక్షణమే స్పందన లభిస్తుందని చెప్పారు. సిఐ వెంకటరమణ మాట్లాడుతూ మహిళల భద్రతకు పోలీసులు ఎల్లప్పుడూ అంకితభావంతో ఉండాలని విద్యార్థులు ధైర్యంగా ఎదిగేలా పోలీసులు అండగా ఉంటారని చెప్పారు. శక్తి టీమ్ ఇన్చార్జ్ గాయత్రి శక్తి యాప్‌ని డౌన్లోడ్ చేయడం దాని వినియోగ విధానం మరియు ప్రత్యేక ఫీచర్ల గురించి విద్యార్థులకు ప్రాక్టికల్ డెమో ఇచ్చారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా మహిళలకు భద్రతపై విశ్వాసం పెరిగి సాంకేతిక సాయంతో వారు మరింత బలంగా ముందుకు సాగాలని అధికారులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామ లింగారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ సతీష్ బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అరుణ్ కుమార్‌రెడ్డి, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఇన్‌ఛార్జి నళిని, కెరియర్ గైడెన్స్ సెల్ ఇన్‌ఛార్జి ఈశ్వర్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రామ మూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన డిపిఒ

ప్రజాశక్తి-పీలేరు : గ్రామ పంచాయతీలో చేపట్టిన ఐఎస్ఒ సర్టిఫికేషన్ పనులను డిపిఒ మస్తాన్ వలి పరిశీలించారు. స్థానిక పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి పీలేరు గ్రామపంచాయతీ కార్యాలయంలో చేపట్టిన ఐఎస్ఒ సర్టిఫికేషన్‌లో భాగంగా జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై ఆరా తీశారు. అలాగే కార్యాలయంలోని రికార్డులను కూడా పరిశీలించారు. ఈ సందరరేగా ఇక్కడ చేపట్టిన ఐఎస్ఓ సర్టిఫికేషన్ పనులను చూసి, సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ పనులను త్వరగా పూర్తి చేసి, డాక్యుమెంటరీ తయారు చేసి పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయానికి పంపి సర్టిఫికేషన్‌కు ఎంపికయ్యేలా దృష్టి పెట్టాలని ఇఒ గురు మోహన్‌కు సూచించారు. పీలేరు గ్రామ పంచాయతీ పరిధిలో ఇప్పటివరకు జరిగిన ఇంటి పన్ను, నీటి పన్ను, పన్నేతర రికార్డుల నిర్వహణ తదితర వాటిపై సిబ్బందితో సమీక్ష జరిపారు. ఇంటి పన్నుల బకాయిలను 100 శాతం వసూలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వన్యప్రాణుల సంరక్షణ సామాజిక బాధ్యత

- సబ్ డిఎఫ్ఒ శ్రీనివాసులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

వన్యప్రాణుల సంరక్షణ, అటవీ సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యతని, ప్రజలందరూ సహకరిస్తేనే వీటిని మనం సమతూకంలో కాపాడుకోగలమని మదనపల్లె సబ్ డిఎఫ్ఒ శ్రీనివాసులు అన్నారు. బుధవారం స్థానిక అటవీశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వన్యప్రాణుల సంరక్షణ కోసం అటవీశాఖ ఎంతో కీలకంగా బాధ్యతలు నిర్వహిస్తోందని పేర్కొన్నారు. కళాజాతల ద్వారా గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యంగా అటవీ ప్రాంతాలకు అనుకుని ఉన్న పంట పొలాల వద్దకు తాగునీటి కోసం వన్యప్రాణులు రావడం సహజంగా జరుగుతుందని, ఈ సమయంలో రైతులు వాటిని గుర్తించి తమకు సమాచారం అందిస్తే వాటిని పట్టుకొని తిరిగి అటవీ ప్రాంతంలో వదిలేందుకు ఆస్కారం ఉంటుందని పేర్కొన్నారు. ఎవరు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని, వన్యప్రాణుల సంరక్షణ మనందరి బాధ్యత అన్నారు. వన్యప్రాణులను వేటాడడం, చంపడం, వాటికి ఉచ్చులు బిగించడం, ఉరులు వేయడం చట్టరీత్యా నేరమని తెలిపారు. దీనివల్ల ఎన్నో సమస్యలు ఎదురౌతాయని వివరించారు. ఇటీవల మదనపల్లె మండలం, పొన్నేటి పాలెం గ్రామంలో చిరుత మృతి చాలా బాధాకరమని పేర్కొన్నారు. చిరుతను వేటాడేందుకు ఏమైనా పుట్ర జరిగిందా అన్న కోణంలో సమగ్ర దర్యాప్తును కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. వన్యప్రాణాల వల్ల రైతులు పంట పొలాలు నాశనమైన లేదా పశుసంపద నష్టపోయిన సంబంధిత వీఆర్వో ద్వారా తమకు ఆస్తి నష్టం లేదా పశువుల నష్టం జరిగిందని సర్టిఫికెట్ తీసుకొస్తే వారికి ప్రభుత్వం నుంచి నష్టపరిహారం చెల్లిస్తామని పేర్కొన్నారు. కావున అధికారులతో పాటు ప్రజలు, గ్రామస్తులు అడవి జంతువులను సంరక్షించేందుకు కృషి చేయాలని, అడవికి నిప్పు పెట్టకూడదని తెలియజేశారు. సమావేశంలో ఎఫ్ఆర్‌ఒ జయప్రసాదరావు అటవీ అధికారులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డిఎఫ్ఓ శ్రీనివాసులు

దళితులకు న్యాయం చేయాలి : బహుజన సేన


మృతుడు పల్లపు సురేష్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న బహుజనసేన బృందం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

కుటుంబ పోషణకు విధి నిర్వహణలో ఉన్న దళితుడు చనిపోతే నష్టపరిహారం చెల్లించాల్సింది పోయి, గ్రామ బహిష్కరణ చేయడం ఏంటని బహుజన సేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ చందు ప్రభుత్వ నాయకులను ప్రశ్నించారు. వెంటనే సంఘ బహిష్కరణకు గురైన దళిత కాలనీలో ప్రభుత్వ పాలకులు పర్యటించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కాకినాడ జిల్లా, పిఠాపురం నియోజకవర్గం లోని మల్లం గ్రామం లోని అంబేద్కర్ నగర్‌లో నివాసముంటున్న పల్లపు సురేష్ ఆ గ్రామంలోని అగ్రవర్ణాల ఇంటికి ఎలక్ట్రీషన్ పనికి వెళ్లి విద్యుత్ షాక్‌కు గురై చనిపోయాడు. ఈ కారణంగా పెద్దలు పంచాయతీ చేసి చనిపోయిన దళితుని కుటుంబానికి రూ.2.75 లక్షల నష్టపరిహారం చెల్లిస్తామన్నారు. అంత్యక్రియల సమయంలో రూ.75వేలు చెల్లించి తక్కిన మొత్తాన్ని ఇవ్వకపోవడంతో బాధిత కుటుంబ సభ్యులు వెళ్లి అడగడంతో వీరిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారు. అంబేద్కర్ నగర్‌లో ఉన్న 200 దళిత కుటుంబాలను సంఘ బహిష్కరణ చేసి, వారికి సహాయ నిరాకరణకు ఒడిగట్టారు. దుకాణాల్లో సరుకులు ఇవ్వకపఇవ్వకపోవడం, నీళు ఇవ్వకపోవడం, పనులకు పిలవకపోవడం లాంటి చర్యలకు పాల్పడ్డారు. సమాచారం అందుకున్న బహుజనసేన నాయకులు బుధవారం పిఠాపురం లోని అంబేద్కర్ నగర్ దళితులను కలుసుకున్నారు ఆ ప్రాంతంలో ఉన్న మృతుడి కుటుంబ సభ్యులు బ్యానర్లు కట్టుకొని జీవనం సాగిస్తుండడంతో చెలించి పోయారు. ఈ సందరరేగా బహుజనసేన రాష్ట్ర అధ్యక్షుడు చందు మాట్లాడుతూ ఇది సభ్య సమాజం తల దించుకునేదారుణ ఘటన అని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మృతుడి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇస్తూ ప్రభుత్వ ఇంటి నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ స్పందించాలన్నారు. సాంఘిక బహిష్కరణకు గురైన గ్రామాన్ని డీఎస్పీ స్థాయి అధికారి గానీ, కలెక్టర్ గానీ, సందర్శించక పోవడం వారి నిర్లక్ష్యానికి, కుల అహంభావానికి నిదర్శనమని దుయ్యబట్టారు.కనీసం పవన్ కళ్యాణ్ ఈ విషయం పట్ల విచారణకు ఆదేశించకపోవడం హేయమైన చర్య అన్నారు. అన్నమయ్య జిల్లాలో పులి చనిపోతే స్పందించిన డిప్యూటీ సీఎం ఇక్కడ దళితులు చనిపోతున్నా, గ్రామాలు సాంఘీక బహిష్కరణకు గురౌవుతున్న పట్టించుకోకపోవడాన్ని సనాతన ధర్మం అనాలా అని విమర్శించారు. సొంత నియోజకవర్గంలోనే ఇలాంటి సంఘటనలు జరుగుతుంటే, రాష్ట్రంలో జరుగుతున్న ఎస్సీ, ఎస్టీలపై దాడుల పట్ల ఏమాత్రం స్పందిస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వం నుంచి వీరికి సహాయం అందేవరకు బహుజనసేన పోరాటం చేస్తుందని, పల్లపు సురేష్ కుటుంబానికి హామీ ఇచ్చారు. మల్లం గ్రామ పర్యటనలో బహుజనసేన బృందం రాష్ట్ర నాయకులు గిన్నెల మనోహర్ రెడ్డి, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మూడే రూపక్ నాయక్, భాను ప్రకాష్ వర్మ, హరి నాయక్ పాల్గొన్నారు.



సికిల్ సెల్ అనీమియాపై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

సికిల్ సెల్ అనీమియా రక్త పరీక్షలు చేయించుకోవాలి

ప్రజాశక్తి-కలకడ

సికిల్ సెల్ అనీమియా రక్తపరీక్షలు ప్రతి ఒక్కరూ చేయించుకోవాలని ఎర్రకోట పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కిషోం కుమార్‌రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ, టిబి. పర్యవేక్షకులు నాగిరెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని ఏనుగొండపాలెం దిగువ ఎగువ తాండాలలో 2047సంవత్సరానికి సికిల్ సెల్ అనీమియా నిర్మూలన మిషన్‌లో భాగంగా హాజరైన ప్రజలకు డిఎంహెచ్ఒ వారి ఆదేశాల మేరకు హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్‌రఫీ సికిల్ సెల్ అనీమియాపై అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ఈ వ్యాధి వారస్వ తంగా వచ్చే ఎర్ర రక్తకణముల వ్యాధి అని తెలిపారు. ఈ జబ్బు తల్లిదండ్రుల నుంచి జన్యు పరంగా పిల్లలకు వస్తుందని అన్నారు. రక్తకణాల సంఖ్య తగ్గడం, కళ్ళు పసుపు రంగు లోకి మారడం, తీవ్రమైన వళ్ళు నొప్పులు, కీళ్ళ నొప్పులు, శ్వాస తీసుకోవడంలో కష్టం, అలసట, తరచుగా వచ్చే అంటు వ్యాధులు, గర్భ ధారణ సమయంలో సమస్యలు, అవయవ వైఫల్యం, పెరుగుదల సమస్యలు ఉంటాయని అన్నారు. ఈ వ్యాధి నిర్ధారణ కొరకు ప్రతీ ఆరోగ్య కార్యకర్త దగ్గర పరీక్ష కిట్స్ అందుబాటులో ఉన్నాయని, సున్నా నుంచి 40 సంవత్సరాల లోపు గిరిజనులు పరీక్షలు చేసుకోవాలని అన్నారు. వ్యాధి నిర్ధారణ అయితే హైడ్రాక్సీ యూరియా మాత్రలతో పాటు ఫోలిక్ ఆసిడ్ మాత్రలు కూడా ఇవ్వడం జరుగుతుం దని అన్నారు. అవసరం ఐతే రక్తం ఎక్కించాలిసి వస్తుందని తెలిపారు. వ్యాధి యొక్క స్థాయి ని బట్టి ఎముక మజ్జ మార్చబడుతుంది అన్నారు. అనంతరం సికిల్ సెల్ అనీమియా రక్త పరీక్షలు 25 మందికి చేయడం జరిగిందన్నారు. ప్రజల చేత నినాదాలు చేస్తూ ప్లేకార్డ్స్ ప్రద ర్శన చేశారు. కార్యక్రమంలో ఎస్‌టిఎస్. నాగిరెడ్డి, ఎమ్‌పిహెచ్‌ఇఒ జయరామయ్య, ఎంఎ ల్‌హెచ్‌పి అశ్విని, ఎఎన్‌ఎం లక్ష్మి, ఆశా కార్యకర్త రామలక్ష్మి, నరసమ్మ, సుశీల అంగ న్వాడీ కార్యకర్త లక్ష్మి, ప్రజలు పాల్గొన్నారు.

కారు చీకటిలో కలకడ బస్టాండ్

ప్రజాశక్తి-కలకడ

కలకడ ఆర్‌టిసి బస్టాండు కారు చీకటిలో తాండవిస్తోంది. మండల కేంద్రమైన కలకడ ఆర్‌టిసి బస్టాండ్‌లో రాత్రిపూట ప్రయాణికులు ఉండడానికి ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకోవాల్సి వస్తోంది. బస్టాండ్ ప్రాంగణంలో ఉన్న గదుల వల్ల ఆర్‌టిసికి ఎంతో లాభం ఉన్నప్పటికీ బస్టాండ్ గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. మదనపల్లి నుంచి నైట్ అవుట్ బస్సులు వచ్చి రాత్రి వేళల్లో ఉంటున్నాయి.వాటికి ఉన్న కండక్టర్లు, డ్రైవర్లు బస్టాండ్‌లో ఉండాలన్నా, బస్సులు నిలపాలన్నా చిమ్మ చీకటిలోనే ఉండవలసి దుస్థితి ఏర్పడిందని స్థానికులు చెబుతున్నారు. బస్టాండ్ చీకటి మయంగా ఉన్నందువల్ల చుట్టుపక్కల దుకాణాలలో చోరీలు జరిగేందుకు అవకాశముందని దుకాణ యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిత్తూరు- కర్నూలు జాతీయ రహదారిపై ఫోక్సింగ్ లైట్స్ ఏర్పాటు చేసినప్పటికీ అవి నామమాత్రంగానే పని చేస్తున్నాయని చెబుతున్నారు. ఎన్నో పర్యాయాలు ఫోక్సింగ్ లైట్స్ గురించి పంచాయతీ వారిని అడిగితే అవి మాకు సంబంధం లేదని, హైవే వారు చూసుకుంటారని సమాధానం చెబుతున్నారని తెలిపారు. హైవే వారికి ఫిర్యాదు చేస్తే అవి మాకు సంబంధం లేదని, పంచాయతీ వారు వాటిపై చర్య తీసుకోవాలని ఒకరిపై ఒకరు చెబుతున్నారు. ఏది ఏమైనా ఆర్‌టిసి బస్టాండ్ మాత్రం రాత్రి వేళల్లో కారు చీకటిలో ఉండవలసినది స్థితి ఏర్పడుతున్నట్లు స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకుని కలకడ ఆర్‌టిసి బస్టాండ్‌లో వెలుగు నింపేందుకు చర్యలు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

వీరయ్య చౌదరి మృతి బాధాకరం : కెకె

ప్రజాశక్తి-చిట్వేలి

టిడిపి నేత వీరయ్య చౌదరి మరణం చాలా బాధాకరమని రాష్ట్ర ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీ చైర్మన్ కెకె చౌదరి పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ చేపట్టిన యువగలం పాదయాత్రలో కీలకంగా వ్యవహరించారని అన్నారు. పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న కుటుంబం వీరయ్య చౌదరి గారిదేనని అన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి-రామసముద్రం

మండలంలోని స్థానిక పోలీసు స్టేషన్‌లో మదనపల్లె రూరల్ సిఐ సత్యనారాయణ మండల పరిధిలో వివిధ కేసుల్లో రౌడీ షీటర్లగా ఉన్న వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, గ్రామాల్లో గొడవలు సృష్టించినా, చట్టానికి విరుద్ధంగా ఎవరు ప్రవర్తించినా కఠిన శిక్షార్హులు అవుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో రవికుమార్ పాల్గొన్నారు.

విద్యుత్ ఎఇగా సురేంద్ర

ప్రజాశక్తి-తంబళ్లపల్లి : తంబళ్లపల్లి మండల విద్యుత్ శాఖ ఎఇగా సురేంద్ర బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఎఇ బదిలీపై వెళ్లడంతొ సబ్ ఇంజినర్ శేషు ఇన్‌ఛార్జి ఎఇగా విధులు నిర్వర్తిస్తున్నారు. సత్య సాయి జిల్లా నల్లచెరువు ఎఇగా పనిచేస్తున్న సురేంద్ర బదిలీపై తంబళ్లపల్లికి వచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడంతో పాటు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఎఇకి ఎల్‌ఐ, లైనమెన్ లు పుష్పగుచ్ఛం అందించారు.

27న విశాఖలో బాస్ రాష్ట్ర కమిటీ సమావేశం

ప్రజాశక్తి-పీలేరు

విశాఖపట్నంలో ఈనెల 27న జరగనున్న భారతీయ అంబేద్కర్ సేన (బాస్) రాష్ట్ర కమిటీ ప్రతినిధుల సమావేశానికి బాస్ నాయకులు సభ్యులు హాజరుకావాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు పిలుపునిచ్చారు. బుధవారం పీలేరులో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈనెల 27న ఆదివారం విశాఖపట్నంలోని అంబేద్కర్ భవన్ లో ఈ సమావేశం జరుగునుందని, బాస్ రాష్ట్ర కమిటీ ప్రతినిధులు తప్పక హాజరు కావాలని పాలకుంట శ్రీనివాసులు పేర్కొన్నారు. బాస్ లక్ష్యం, మార్గం, కార్యా చరణపై ఈ సమా వేశంలో చర్చ ఉంటుందన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బాస్ వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్, విశ్రాంత యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ కె.ఎస్. చలం, బాస్ కేంద్ర కమిటీ సమన్వయకర్త దుర్గం సుబ్బారావు హాజరై, భవిష్యత్ కార్యాచరణపై నూతన రాష్ట్ర కమిటీ ప్రతినిధులకు దిశానిర్దేశం చేస్తారని అన్నారు.

'పది'లో సత్తా చాటిన ఆణిముత్యాలు



విజయ కేతనాన్ని చూపిస్తున్న విజయభారతి విద్యార్థులు

మెరిసిన 'విజయభారతి' విద్యార్థులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మదనపల్లె పట్టణంలోని విజయభారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు మెరిశారు. 209 మంది విద్యార్థులు పది పరీక్షలు రాయగా 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. మనోజ్ఞ, రెడ్డిసుదీప్ 596 మార్కులతో మొదటి స్థానంలో నిలవగా, షణ్ముఖ 595, గగన్‌సాయి 591 మార్కులతో ప్రతిభను చాటారు. పాఠశాలలో 50 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించడం గర్వకారణమని అన్నారు. బుధవారం పరీక్షా ఫలితాలు వెలువడిన అనంతరం పాఠశాలలో సంబరాలు అంబరాన్ని అంటాయి. బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ సేతు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి మిఠాయిలు పంచి పెట్టారు.

ప్రభంజనం సృష్టించిన విద్యార్థులు



షేక్ అఫియా

సుండుపల్లి : మండలంలో పది ఫలితాలలో రాయవరం జడ్‌పిహెచ్‌ఎస్ విద్యార్థిని షేక్ అఫియా 588 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచి ప్రభంజనం సృష్టించిందని మండల విద్యాశాఖ అధికారి వెంకటేష్ నాయక్ తెలిపారు. ద్వితీయ స్థానంలో జడ్‌పి హెచ్‌ఎస్ తిమ్మసముద్రం విద్యార్థి బి.రామజగదీష్ 581 మార్కులతో ద్వితీయ స్థానం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పించ నయోమి హీలిన 581 సాధించారు. 579 మార్కులతో రాయవరం జడ్‌పిహెచ్‌ఎస్ విద్యార్థిని షేక్ వఫా తృతీయ స్థానంలో నిలిచింది. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఎస్ ఎస్‌సి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఎంఇఒ-1 వెంకటేష్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన, విద్యా అవకాశాలు బలోపేతమయ్యాయిని ప్రాథమికంగా పాఠశాలల మౌలిక సదుపాయాలతో పాటు, విద్యాబోధన కూడా మెరుగుపడిందని ఎంఇఒ వెంకటేష్ నాయక్, రవీంద్ర నాయక్ తెలిపారు.

సాటిలేని 'ఇండియన్ పబ్లిక్ స్కూల్'

ప్రజాశక్తి-కలికిరి



గోవర్ధన్ రెడ్డి(587), సి.దివ్యశ్రీ (580), ఫాతిమా శరణ్య (573)

పది పరీక్ష ఫలితాల్లో ఇండియన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి మరొకసారి మాకు సాటి లేరని నిరూపించారు. ఆదిస్ ఇండియన్ పబ్లిక్ స్కూల్ లో 30 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 29 మంది అత్యుత్తమ మార్కులు సాధించి 97శాతంతో పాసై విజయభేరి మోగించారు. కె.గోవర్ధన్‌రెడ్డి అత్యుత్తమ మార్కులతో 587 మార్కులు సాధించారు. 580 మార్కులతో రెండవ స్థానం దివ్యశ్రీ 573 మార్కులతో ఆర్‌ఎస్ సభ ఫాతిమా, శరణ్య మూడవ స్థానం సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి క్రమశిక్షణతో చదివి పాస్ అయి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొచ్చినందుకు వారిని అభినందించారు. 587 మార్కులతో పట్టణంలో ద్వితీయ స్థానం సాధించిన గోవర్ధన్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. పరీక్షలు రాసిన 30 మంది విద్యార్థులలో 15 మంది విద్యార్థులు 500 పైగా మార్పులు సాధించడం మా పాఠశాలకు గర్వించదగ్గ విషయం అని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

మెరిసిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



లక్ష్మీప్రియ(583)

కలికిరి : పది పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా తమ ప్రతిభను చాటారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను 10 పరీక్ష ఫలితాల్లో మం డలం లోని జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థిని లక్ష్మీప్రియ 583 మార్కులు సాధించి మండలంలోని మూడవ స్థానం సాధించింది. బాలి కోన్నత పాఠశాల కలికిరి విద్యార్థి జన్నిఫర్ సలోని 578 మార్కులతో, జడ్‌పిహెచ్‌ఎస్ మేడికుర్తి పాఠశాల విద్యార్థి చైతన్యరెడ్డి 545 మార్కులు, గడి ఉర్దూ పాఠశాల విద్యార్థి షేక్ రిజ్వాన 525మార్కులు సాధించి తమ ప్రతి భను చాటారు. బాలికోన్నత పాఠశాల 75శాతం గడి ఉర్దూ పాఠశాల 100శాతం జడ్‌పిహెచ్‌ఎస్ చదివేవాన్లపల్లి 50 శాతం మేడుకుర్తి 84 శాతం చొప్పున విద్యార్థులు ఉత్తీత సాధించారు.



విద్యార్థినికి జ్ఞాపికను అందజేస్తున్న కరస్పాండెంట్ రామాంజులు

మెరుగైన ఫలితాలు సాధించిన 'తపస్య'

కలికిరి : పదవ తరగతి పరీక్ష ఫలితాలలో తపస్య ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు 95శాతంతో అత్యుత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకవచ్చారని కరస్పాండెంట్ రామాంజలు హర్షం వ్యక్తం చేశారు. ఆర్.భవ్య శ్రీ 555,పి.పూజ 554, ఐ.కౌశిక్ కుమార్ 552,జి. జీవన్ రెడ్డి 548, కె.భవాని శంకర్ 516, టి.దివాకర్ 508 మార్కులు సాధించారని అన్నారు. పాఠశాల లో 555 మార్కులతో మొదటి స్థానం సాధించిన భవ్యశ్రీకి జ్ఞాపికను అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పాఠశాలవిద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

'అక్షర' ప్రభంజనం



జీవన్ కుమార్

కలికిరి: పది పరీక్ష ఫలితాలలో అక్షర ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రభంజనం సృష్టించింది. పది అక్షర ఇంగ్లీష్ మీడియం విద్యార్థి జీవన్ కుమార్ 590 మార్కులతో మండలంలోని మొదటి స్థానం సాధించాడు. పాఠశాల నుంచి 32 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 31 మంది అత్యుత్తమ మార్కులతో మెరుగైన ఫలితాలు సాధించడం పట్ల కరస్పాండెంట్ ఆనందం వ్యక్తం చేశారు. 97శాతంతో విద్యార్థులు మంచి మార్కులతో పాసై పాఠశాల పేరు నిలబెట్టారని వారిని అభినందించారు. 590 మార్కులతో మొదటి స్థానం సాధించిన జీవన్ కుమార్‌ను పాఠశాల యాజమాన్యం, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు. మెరుగైన విద్యను అందించడం అక్షర ఇంగ్లీష్ మీడియం స్కూల్ కే సాధ్యమని అన్నారు.

ఆదర్శ విద్యార్థి మౌనిషకు రాష్ట్ర స్థాయి ర్యాంక్

ప్రజాశక్తి-రైల్వేకోడూరు



మౌనిష 594/600

పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో గల ఆదర్శ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో పదవ తరగతి విద్యార్థి వల్లేపు మౌనిష 594/600 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించిందని పాఠశాల కరస్పాండెంట్ కంచిరాజు చెంగల్‌రాజు తెలిపారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలి తాలు సాధించారని తెలిపారు. మౌనిషకు తెలుగులో 99 మార్కులు, ఇంగ్లీషులో 98, హిందీలో 99, గణితంలో 99,సైన్స్‌లో 100, సోషల్‌స్టడీస్‌లో 99 మార్కులు సాధించిందని అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయు లకు అభినందనలు తెలిపారు.

చిట్వేలిలో 77 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-చిట్వేలి



ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు

ఇటీవల జరిగిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అన్ని పాఠశాలలు కలిపి 77 శాతం ఉత్తీర్ణత సాధించారు. శ్రీ సాయి వికాస్ విద్యా సంస్థలో చదివే జ్యోత్స్న 593 మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానం, నియోజకవర్గంలో మూడో స్థానంలో నిలిచారు. రెండవ స్థానంలో అక్షర హై స్కూల్లో ఆర్.హారిక 592, మూడవ స్థానంలో శ్రీ పద్మావతి హైస్కూల్ సి.రిషికేష్‌వర్మ 590, శ్రీ వెంకటేశ్వర విద్యానికేతన్ వి.మోక్షిత 590 మార్కులు, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొట్టమొదటిసారిగా త్రివేణి 579 మార్కులు సాధించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 398 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 258 మంది ఉత్తీర్ణత సాధించారు. మండల పరిధిలోని అన్ని ప్రయివేట్ పాఠశాలల్లో 224 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 217 మంది ఉత్తీర్ణులయ్యారు. మండలంలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో 622మంది విద్యార్థులు పరీక్షలు హాజరు కాగా 475 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా ఎంఇఒ కోదండ నాయుడు, ఈశ్వరయ్య మాట్లాడుతూ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు. ఉత్తీర్ణత సాధించలేని విద్యార్థులు ఎలాంటి అధైర్య పడకుండా వచ్చే సప్లమెంటరీలో పరీక్షలు రాసేందుకు సిద్ధం కావాలని అన్నారు.

పదిలో మండల టాపర్ స్వతంత్ర భారతి

ప్రజాశక్తి-వాల్మీకిపురం



యశస్వినిని అభినందిస్తున్న కరస్పాండెంట్, ప్రిన్సిపల్

వాల్మీకిపురం పదవ తరగతి పరీక్షా ఫలితాలలో పట్టణంలోని స్వతంత్ర భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు చెందిన విద్యార్థిని గంగ్రాజుపల్లి యశస్విని 600 మార్కులకు గానూ 576 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఎఎస్ఎన్ కుమార్, ప్రిన్సిపల్ హసీన తెలిపారు. పాఠశాల స్థాయిలోనే కాకుండా మండల స్థాయిలో మొదటి స్థానంలో పాఠశాల ఉండడం చాలా సంతోషించదగ్గ విషయమని తెలిపారు. అలాగే వినయశృతి 571, ఉబేదుల్లా 566, సుహాన 554, అర్చన 542, దీక్షిత 538, బండారు జాహ్నవి శ్రీ 538 మార్కులు సాధించినట్లు తెలిపారు. అనంతరం మండల మొద టి స్థానంలో నిలిచిన యశస్వినిని పాఠశాల సిబ్బంది, తోటి విద్యార్థులు అభినందించారు.

విద్యాజ్యోతిలో ఆణిముత్యాలు

మండలంలోని చింతపర్తి శ్రీ విద్యాజ్యోతి చిల్డ్రన్స్ అకాడమీ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో దండు ధనుంజయ్ 566, హుస్నా 538, దేవహర్ష 512, చింతల మౌనశ్రీ 502 మార్కులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఆలూరి సుబ్బనరసింహ కుమార్ తెలిపారు.

మండల రెండవ స్థానంలో విశ్వమైత్రి



ఎం.రోహిణి(575)

వాల్మీకిపురం: వాల్మీకిపురం పదవ తరగతి పరీక్షా ఫలితాలలో పట్టణంలోని విశ్వమైత్రి స్కూల్ చెందిన విద్యార్థిని ఎం.రోహిణి 600 మార్కులు గానూ 575 మార్కులు సాధించి మండల రెండవ స్థానంలో నిలిచినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఇంద్రనాథ్ తెలిపారు. అనంతరం రోహిణిని అభినందించి, స్వీట్లు పంపిణీ చేశారు.ఉన్నతస్థానానికి చేరుకోవాలన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో ఆణిముత్యాలు



ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు

వాల్మీకిపురం : వాల్మీకిపురం పదవ తంగతి పరీక్షా ఫలితాలలో పట్టణం లోని జడ్‌పి బాలికోన్నత పాఠశాలకు చెందిన పులి లోకిత 571, గౌసియ 570, పునీత 570, రుక్సర్ తబసుమ్ 557 మా ర్కులు సాధించి నట్లు హెచ్‌ఎం శ్రీదేవి తెలిపారు. అలాగే మండ లంలో మొత్తం 529 మంది విద్యా ర్థులు పరీక్షలకు హాజరు కాగా 386 మంది విద్యార్థులు పాస్ కాగా, 143 మంది విద్యార్థులు ఫెయిల్ అయినట్లు ఎంఇఒ వెంకటరత్నం తెలిపారు.



విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేస్తున్న ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ

'గౌతమ్' విద్యార్థుల విజయదుందుభి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో స్థానిక నీరుగట్టు వారి పల్లిలోని గౌతమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. 43 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా 100 శాతం ఉత్తీర్ణత తో విజయం సాధించారు. నిహారిక 595 మార్కులతో ప్రథమ స్థానంలో నిలవగా, సిరివల్లి 589, చైతన్య 582, చంద్రలేఖ 581 మార్కులతో తర్వాతి స్థానాల్లో నిలిచారు. 15 మంది విద్యార్థులు 550 కి పైగా మార్కులు సాధించగా, 11 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించారు ఫలితాలు వెలువడిన అనంతరం పాఠశాలలో పండగ వాతావరణం నెలకొంది. కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి విద్యార్థులకు, తల్లిదండ్రులకు మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

మదనపల్లె టాపర్‌గా సంహితరెడ్డి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మదనపల్లెకు చెందిన సంమిత రెడ్డి టౌన్ టాపర్‌గా నిలిచింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో క్లర్క్ గా పనిచేస్తున్న ప్రతాపరెడ్డి కుమార్తె సన్మితరెడ్డి స్థానిక శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో చదువుతోంది. పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చాటి 597 మార్కులతో పట్టణ టాపర్‌గా నిలిచింది.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరిసిన విద్యార్థులు



ఎం.స్నేహ(573) వై.వాసవి(571) బి.శ్రీహసిని(570) వి.హారిక రెడ్డి(563)

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదో తరగతి పరీక్ష ఫలితాలలో నిమ్మనపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులై వారి ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు పద్మావతి, నారాయణ లు మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన పదో తరగతి పరీక్షలకు నిమ్మనపల్లి మండలంలోని ఏపి మోడల్ స్కూల్, జడ్‌పి హైస్కూల్ (తెలుగు), జడ్‌పిహెచ్‌ఎస్ రెడ్డివారిపల్లి, బాలినాయునిపల్లి, జడ్పీహెచ్‌ఎస్(ఉర్దూ), కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంకు చెందిన 317మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 267 (84.23) శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, 50 మంది విద్యార్థులు ఫెయిల్ అయినట్లు తెలిపారు. నిమ్మనపల్లి జడ్పీ హైస్కూల్ (తెలుగు) కు చెందిన విద్యార్థిని ఎం.స్నేహ 573/600 మార్కులతో మండల టాపరుగా నిలవగా, 571 మార్కులతో వై.వాసవి ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. రెడ్డివారిపల్లి మోడల్ స్కూల్ కు చెందిన విద్యార్థిని బి.శ్రీహాసిని 570/600 మార్కులతో, వి.హారిక రెడ్డి 563 మార్కులతో, కనోజ్ రెడ్డి 561 మార్కులతో మండలంలో మొదటి ఐదుగురిలో నిలిచారన్నారు. మండలంలో మొదటి రెండు స్థానాలను నిమ్మనపల్లి జెడ్పి హైస్కూల్ విద్యార్థినిలు కైవసం చేసుకున్నారు. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణులైన, ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యార్థులకు ఎంఇఒలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజాద్ అలీ ఖాన్, రమేష్, భవాని శైలజ, కె.ఎస్.ఎన్ మూర్తి, ముని వెంకటమ్మ, నాదిర్ష, ఉపాధ్యాయ బృందం శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధతో సమూలమైన మార్పులు చేయడం వలన విద్యార్థులకు మంచి విద్యను ఉపాధ్యాయులు అందించగలుగుతున్నారని అన్నారు. అందుకు నిదర్శనంగా పదిలో ఉత్తమ ఫలితాలు సాధించడమే అన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు నిలుస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించి మంచి విద్యను అందించాలని కోరారు.

పుల్లంపేటలో 80.05 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-పుల్లంపేట



సురక్ష(573) పర్వీన్(571)

పుల్లంపేట మండలంలో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 80.05శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ చక్రధర రాజు తెలిపారు. మొత్తం బాలురు 188కి గాను 143 మంది, బాలికలు 198కి గాను 166 మంది ఉత్తీర్ణత సాధించగా 77 మంది 19.95 ఉత్తీర్ణత సాధించలేకపోయారని ఆయన తెలిపారు. పుల్లంపేట ఎపి మోడల్ స్కూల్‌లో అత్యధిక మార్కులతో ఎన్ సురక్ష 573ప్రథమ స్థానంలోనూ, ఎస్ పర్వీన్ 571 మార్కులతో ద్వితీయ స్థానంలో ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థులకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు.



తహాశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న విఆర్‌ఒలు, విఆర్‌ఎలు

విఆర్‌ఒపై దాడికి నిరసనగా ధర్నా

ప్రజాశక్తి-గాలివీడు

విఆర్‌ఒ జయన్నపై దాడికి నిరసనగా బుధవారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో విఆర్‌ఒలు, విఆర్‌ఎలు ధర్నా నిర్వహించారు. తహాశీల్దార్ కార్యాలయంలోకి వచ్చి విధులు నిర్వహిస్తున్న విఆర్‌ఒను కులం పేరుతో దూషించి విధులకు ఆటం క పరిచిన వారిపైన చర్యలు తీసుకోవాలని అన్నారు. విఆర్‌ఒలకు భద్రత కల్పించాలని, తమ విధులకు ఆటంకం కలిగించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల విఆర్‌ఒల సంఘం అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, అల్లా బకాష్, శేఖర్, ఏసుదాసు, నిర్మల్ కుమార్, వెంకటేశ్వర్లు, సుధాకర్ పాల్గొన్నారు.

బాధ్యులపై కేసు నమోదు

మండల పరిధిలోని పందికుంట విఆర్‌ఒ ఎర్ర కదిరిగాండ్ల జయన్న విధులు నిర్వహిసున్న సందర్భంలో పోజిషన్ సర్టిఫికెట్ ఇవ్వాలని రామాపురం మండలం నాగిరెడ్డిపల్లెకు చెందిన కానాల రామచంద్రరెడ్డి, హేమసుందర్‌రెడ్డి కోరారు. పోజిషన్ సర్టిఫికేట్ ఇచ్చేందుకు వీలుపడదని విఆర్‌ఒ తెలపడంతో కులం పేరుతో దూషించారని అన్నారు. విఆర్‌ఒ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ పి.శ్రీరాములు తెలిపారు.

కమనీయం.. సీతారాముల కల్యాణం


ప్రజాశక్తి-పుల్లంపేట

పుల్లంపేట మండలంలోని టీకమపల్లె పంచాయతీ పరిధిలోని కృష్ణంపల్లి గ్రామంలో బుధవారం శ్రీ సీతారాముల స్వాముల వారి కల్యాణం అంగరంగ వైభవంగా కన్నుల పండువగా కమనీయంగా నిర్వహించారు. కల్యాణ మహోత్సవాన్ని చూడడానికి గ్రామస్తులు ప్రత్యేక ఆహ్వానం మేరకు రైల్వే కోడూరు టిడిపి ఇన్‌ఛార్జి, కుడా చైర్మన్ ముక్కారూపానందరెడ్డి సతీమణి వరలక్ష్మి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టుప్రక్కల గ్రామాల నుండి విశేష సంఖ్యలో ప్రజలు పాల్గొని కల్యాణాన్ని తిలకించారు. కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొన్నారు.

పుల్లంపేట అభివృద్ధిపై సమీక్ష

ప్రజాశక్తి-పుల్లంపేట

పుల్లంపేట మండలంలో హౌసింగ్, ఉపాధిహామీ అభివృద్ధి పనులపై డిఎల్‌డిఒ నరసింహమూర్తి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఇచ్చిన నిర్దేంచిన లక్ష్యాలను పూర్తి చేయాలని అన్నారు. గృహ నిర్మాణాలను పూర్తయ్యేందుకు ప్రభుత్వం అదనపు సాయం అందిస్తోందని అన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గృహ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సచివాలయ సిబ్బంది ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు సమిష్టి కృషితో ముందుకు సాగాలని అన్నారు. మండలాన్ని ప్రగతిలోకి తీసుకురావాలని సూచించారు. ఉపాధి హామీని కూడా జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో ఉంచారని మ్యాండేజ్ పెంచాలన్నారు. వేసవిలో ఉపాధి కూలీలను తగు జాగ్రత్తలు తీసుకొని వడదెబ్బ తగలకుండా నివారించాలని కూలీలకు సదుపాయంగా నీరును అందించాలని ఎంపిడిఒ వరప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో ఎఒ శ్రీధర్ రెడ్డి, హౌసింగ్ ఎఇ విజయ్‌కుమార్, సచివాలయ సిబ్బంది, ఇంజినీరింగ్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిఎల్‌డిఒ నరసింహమూర్తి

'పది' ఫలితాల్లో విఎస్‌ఎన్ విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి-పీలేరు

2024-25 విద్యా సంవత్సరం పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో పీలేరు విఎస్‌ఎన్ సిద్ధార్థ విద్యాసంస్థల విద్యార్థులు, పీలేరు చరిత్రలో కనీవినీ ఎరుగని అద్భుత ఫలితాలను సాధించి విజయకేతనం ఎగుర వేశారు. బుధవారం రాష్ట్ర విద్యాశాఖ ఎస్‌-ఎస్‌సి బోర్డు ప్రకటించిన పది పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో విఎస్‌ఎన్ విద్యాసంస్థలకు చెందిన పి. వెన్నెల స్నేహిత రికార్డ్ స్థాయిలో 600/598 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానంలోనూ, ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రథమ స్థానంలో నిలి చింది. ఎస్.రెడ్డి తనూజ, టి.సూషన్ రాజ కుమారి, ఆర్.స్నేహసాయిలు 600/594 మార్కులు సాధించగా, కె.వైష్ణవి, ఎం.కార్తీక రెడ్డి, కె.జశ్విత 600/593 మార్కులు సాధించారు. ఈ ఏడాది విఎస్ ఎన్ విద్యా సంస్థల నుంచి 244 మంది విద్యా ర్థులు పరీక్షలకు హాజరుకాగా 231 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో 11 మంది 590కు పైగా మార్కులు సాధించారు. 56 మంది 550 నుంచి 580 మధ్య మార్కులు పొందారు. 60 మంది విద్యార్థులు 500 నుంచి 550 మధ్య మార్కులు సాధించు కున్నారు. అనూహ్య ఫలితాలు సాధించిన విద్యార్థులను విఎస్‌ఎన్ విద్యాసంస్థల అధినేత్రి వడ్లమూడి మాధవి అభినం దించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గడిచిన 25 ఏళ్లుగా తాము అవిశ్రాంత కృషి చేసి విద్యారంగంలో పీలే రును ఉన్నత స్థానంలో నిలుపుతున్నామని అన్నారు. తమ దగ్గర చదువుకున్న వేలాది మంది విద్యార్థులు అనేక ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలోని పలు శాఖల్లో ఉన్నతో ద్యోగాలు చేస్తున్నారని తెలియజేశారు. దేశీయ, అంతర్రాష్ట్రీయ బహుళ జాతి సంస్థలలోనూ ఉద్యోగులుగా తమ ప్రతిభా పాటవాలు చూపుతు న్నారన్నారు. ఈ ఏడాది ఉత్తమ ఫలితాలు ఇచ్చిన స్ఫూర్తితో భవిష్యత్తులోనూ మరింత కష్టపడి, మరిన్ని ఉన్నత ఫలితాలు సాధిస్తామని ఆమె తెలిపారు. ఈ ఏడాది ఉన్నత ఫలితాల సాధనలో కష్టపడిన విద్యార్థులను, సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులను, ఉపాధ్యాయ బృందాలను ఆమె ప్రత్యేకంగా అభినందించారు.



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో విఎస్‌ఎన్ విద్యాసంస్థ అధినేత్రి మాధవి, ఉపాధ్యాయులు



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు

'పది'లో మెరిసిన ఆణిముత్యాలు

ప్రజాశక్తి-రామసముద్రం

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో చెంబకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచారు. మండలంలోని కమ్మవారిపల్లి గ్రామానికి చెందిన ఉప్పలపాటి సురేంద్ర కుమార్తె ఉప్పలపాటి కీర్తన 590 మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానంలో నిలిచింది. భువనేశ్వరి 578 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. యంగన్నగారి అనుష్క 572 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచింది.



విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ రమణారెడ్డి

'ఉషాకిరణ్' విద్యార్థుల అద్భుత ప్రతిభ

ప్రజాశక్తి - వేంపల్లె

పదోతరగతి ఫలితాల్లో ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారని కరస్పాండెంట్ బిఎస్.రమణారెడ్డి అన్నారు. పదోతరగతి పరీక్షల్లో మంచి ఫలితాలను సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ రమణారెడ్డి అభినందించారు. పూనేటి తేజేష్ 593 మార్కులు, గజ్జల హర్షిని 592 మార్కులు, పోలేపల్లి అనూష్ వర్ధన్ 591 మార్కులు, ఎ.వి.లోకేష్ 589 మార్కులు, కె.స్నేహిత 587 మార్కులు, పి కేశవా నందు 584 మార్కులు, బృంద 579, కె.ముఖేష్ కుమార్ 579, జి విష్ణువర్ధన్ 578 మార్కులు సాధించి చక్కటి ప్రతిభ కనబరిచినట్లు తెలియజేశారు.

ప్రతిభ చూపిన చిన్నమండెం విద్యార్థులు

ప్రజాశక్తి-చిన్నమండెం

పది పరీక్ష ఫలితాలలో మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎల్. అఫీఫా అనే విద్యార్థిని 574 మార్కులతో మండల టాపర్‌గా నిలిచారు. కెజిబివి స్కూల్ నుంచి బి. అశ్విత 571 , ఆదర్శ పాఠశాల నుంచి ఎస్. సంజయ్ 570 మార్కులు సాధించారు. మండల కేంద్రంలోని ఉర్దూ హై స్కూల్ 100శాతం ఉత్తీర్ణత సాధించిన స్కూలుగా నిలిచింది. ఉర్దూ స్కూల్ నందు 21 మంది విద్యార్థులు హాజరై 21 మంది మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి విజయభేరి మోగించిందని ఉర్దూ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. మండల కేంద్రంలోని బాలిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ కష్టపడి క్రమశిక్షణతో చదివి పాస్ అయి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొచ్చినందుకు మండల టాపర్ తమ స్కూల్ నుంచి రావడం తమకు సంతోషం కలిగించిందని తెలిపారు.

భాష్యం విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పదో తరగతి పరీక్ష ఫలితాలలో భాష్యం విద్యార్థులు ప్రతిభ చాటారు. పాఠశాలలో 85 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా 84 మంది విద్యార్థులు మంచి మార్కులతో పాసయ్యారు. 593 మార్కులతో యజ్ఞప్రియ సత్తా చాటగా, 590 మార్కులతో మోక్షిత్, హాసినిలు ప్రతిభ చూపారు. 50 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు. కళాశాల ప్రిన్సిపల్ దుర్గాప్రసాద్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి మిఠాయిలు పంచిపెట్టారు.

సాయిబాబా విద్యార్థుల అద్భుత ఫలితాలు



టాపర్‌కు స్వీట్ తినిపిస్తున్న వైస్ చైర్మన్ సాయి సుధీర్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-కడప అర్బన్

నగరంలోని అకాయపల్లెలో ఉన్న సాయిబాబా విద్యాసంస్థల విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అద్భుత మార్కులు సాధించారని పాఠశాల చైర్మన్ ఎం.వి. రామచంద్రారెడ్డి, వైస్ చైర్మన్ ఎం.వి.సాయి సుధీర్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం మంచి మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్మర ధనుంజయ ఆచారి 595/600 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచాడని చెప్పారు. మద్దిరాల గుణ రిషిత 586, షేక్. ఫర్జానా 586, నిఖిత 585 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారని పేర్కొన్నారు. 29 మంది 550 మార్కుల పైన, 80 మంది 500 పైన మార్కులు సాధించారని తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు శు భాకాంక్షలు తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించడానికి సహకరించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. అద్భుత ఫలితాలను దృష్టిలో పెట్టుకుని విద్యార్థులను మరింత మెరుగుగా తీర్చిదిద్దడంలో తమ పాత్ర పోషిస్తామని చెప్పారు.



విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్ వీరకుమారి

గురుకుల్ విద్యాపీఠ్ విద్యార్థుల విజయం

ప్రజాశక్తి - కడప అర్బన్

పదవతరగతి పరీక్ష ఫలితాల్లో గురుకుల్ విద్యాపీఠ్ విద్యార్థులు విజయం సాధించారు. యు.చంద్రకళ 595/600, ఎస్.హలీమా ఫాలిమా 594, ఎం.శ్రీవిష్ణు 495/500 (విభిన్న ప్రతిభావంతుడు), ఎ.మనోజ్ఞ 590, ఎ.దీపికారెడ్డి 590, పి.నేహారెడ్డి 588, ఎస్.సాత్విక మైత్రేయి 584, వి.వెంకటసాయి 584 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఎవిఆర్ విద్యా సంస్థల అధినేత ఎ.వెంకటేశ్వర్లు ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులును అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించాలని పిలుపు నిచ్చారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల డైరెక్టర్ ఎ.వీరకుమారి, ఎవిఆర్ సిఇఒ ఎ.ఎల్.వివేకానందరెడ్డి, డి.పల్లవి, ప్రిన్సిపల్ ఎన్.మునిచంద్ర, వైస్ ప్రిన్సిపల్ ఇ.నరసింహా, పాఠశాల క్యాంపస్ ఇన్‌ఛార్జీ ఆర్.బాబా ఫకృద్దీన్ విద్యార్థులను అభినందించారు.

'శ్రీసాయి కృష్ణ' విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి - కడప

ఎస్ఎస్‌సి పరీక్ష ఫలితాల్లో కడప నగరంలోని శ్రీ సాయి కృష్ణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. 108 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 104 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 96.29 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. టి. తుషారకు 593 మార్కులు, ఎ. శివ లాస్యకు 593 మార్కులు, వరుణ్ సాయికి 592 మార్కులు వచ్చాయి. అత్యధికంగా ఇద్దరు విద్యార్థులు 593 మార్కులు, ఒక విద్యార్థి 592 మార్కులు సాధించడం గర్వకారణం. 500 మార్కు లకు పైగా 54 మంది విద్యార్థులు సాధించారు. తెలుగు, మ్యాథ మెటిక్స్, సైన్స్, సోషల్ సబ్జెక్టుల్లో విద్యార్థులు 100 మార్కులు సాధించారు. అత్యుత్తమ మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించిన విద్యార్థులకు పాఠశాల వ్యవస్థాపకులు ఆదినారాయణ రెడ్డి. కరస్పాండెంట్ సుశీల, ప్రధానోపాధ్యాయులు శిరీష, ఉపాధ్యాయులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఆదినారాయణరెడ్డి, కరస్పాండెంట్ సుశీల

'పది' ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల హవా

ప్రజాశక్తి - చక్రాయపేట

2024-25 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షల్లో బాలికల ఉత్తీర్ణత పైచేయిగా ఉంది. ఆ మేరకు ఎంఇఒ రవి కుమార్ మాట్లాడుతూ ప్రథమ స్థానంలో నాగలగట్టుపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలిశెట్టిపల్లె గ్రామానికి చెందిన పద్మనాభం కుమార్తె ఆకుల శివశ్రీ 580 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. అదే పాఠశాలలో పి.లోహిత 578 మార్కులు సాధించి ద్వితీయ స్థానం సాధించారు. బి.జస్వంత్ 577 మార్కులు సాధించి మూడవ స్థానంలో నిలిచారు. నాగులగట్టుపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 76 మంది విద్యార్థులు పరీక్షలు హాజరు కాగా 58 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ప్రధానోపాధ్యాయుడు సంజీవ్ కుమార్ పేర్కొన్నారు. మహాదేవపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎం.భావన 561 మార్కులతో పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు ప్రధానోపాధ్యాయుడు రవికుమార్ తెలిపారు. 52 మంది పరీక్ష హాజరుకాగా 39 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. గండి గురుకుల పాఠశాలలో ఎం.సంగీత్ నాయక్ 538 మార్కులు సాధించి ప్రథమస్థానంలో నిలిచినట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ సురేంద్రబాబు తెలిపారు. గండి గురుకుల పాఠశాలలో 76 మంది పరీక్షకు హాజరుకాగా 56 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. కేజీబీవీ బాలికల విద్యాలయంలో ఎన్.వెంకట వర్షిని 529 మార్కులు సాధించి కస్తూర్బా పాఠశాలకు ప్రథమ స్థానంలో నిలిచినట్లు ఆ కళాశాల ప్రత్యేక అధికారి ఎస్ గౌస్‌ప్యారి తెలిపారు. బాలికల విద్యాలయంలో 31 మంది పరీక్షకు హాజరుకాగా 20 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె తెలిపారు. చక్రాయపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కె.గురుతేజ 512 మార్కులు సాధించి పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచినట్టు ఆ కళాశాల ప్రధానోపాధ్యాయుడు కె రామాంజులు తెలిపారు. చిలేకంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పి.చిన్న 493 మార్కులు సాధించి పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచినట్లు ప్రధానోపాధ్యాయుడు పివి రమణ తెలిపారు. 15 మంది పరీక్ష హాజరుకాగా 9 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.



ఎ.శివశ్రీ 580/600

జడ్పీ హైస్కూల్ విద్యార్థుల విజయోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి-ములకలచెరువు

ప్రభుత్వ పాఠశాలో చదివి పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఆ పాఠశాల ఉపా ధ్యాయ బృందం ఘనంగా సన్మానించి ర్యాలీ నిర్వహించారు. మండలంలో ప్రభుత్వ పాఠ శాలల్లో ఈ సంవత్సరం పది ఫలితాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కావ్యశ్రీ 577 మార్కులు, జడ్పీ హైస్కూల్ సోంపల్లి విద్యార్థి ఎస్.నౌషాద్ 572, ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని ఎస్.ఉస్మాన్ అంజుమ్ 561 మార్కులు సాధించారు. వారిని ఎంఇఒ వెంకటరమణ, శంకరయ్య, పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.



విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు